క్లుప్తంగా

కూటమి పాలనలో ప్రొటోకాల్ ఉల్లంఘన



ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తూ జెడ్పీటీసీ సభ్యుడి పేరు లేకుండా ఏర్పాటు చేసిన శిలాఫలకం

పాలసముద్రం : కూటమి పాలనలో ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా పోయింది. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానం అందడం లేదు. యథేచ్ఛగా ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్నారు. ఇందుకు సాక్ష్యం పాలసముద్రం మండలం వనదుర్గాపురంలో బుధవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా శిలాఫలకంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ పేరు లేకుండానే ఏర్పాటు చేశారు. ప్రొటోకాల్ ప్రకారం మండలంలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి జెడ్పీటీసీ సభ్యుడు పేరు పెట్టాలి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రొటోకాల్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. దీనికితోడు మండలంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన టీడీపీ నాయకులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. అధికారులను బెదిరిస్తూ.. అభివృద్ధి పనులు కూడా నాణ్యత లేకుండా చేపడుతున్నారు. సీసీ రోడ్లకు వంకలోని ఇసుకను వినియోగిస్తున్నారు. వనదుర్గాపురంలో సీసీ రోడ్డు వేసిన చోట రెండు కిలోమీటర్ల దూరంలో రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు పేర్లు వేయాలని కోరుతున్నారు.

తిరుపతి పాత స్థలంలోనే కొత్త బస్టాండ్



ఉత్తమ మెకానిక్‌ను సత్కరిస్తున్న ఈడీ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్ : మల్టీ మోడల్ బస్టాండ్‌ను మరోచోట నిర్మిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని, ప్రస్తుత పాత స్థలంలోనే కొత్త బస్టాండ్ ఏర్పాటవుతుందని ఆర్టీసీ ఈడీ చెంగల్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సెంట్రల్ బస్టాండ్‌లో మెకానిక్‌లతో సమీక్షించారు. బస్సుల కండిషన్ కేవలం మెకానిక్‌లు, డ్రైవర్ల చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. తిరుపతిలో ప్రతిరోజూ బ్రహ్మోత్సవం జరిగినట్టుగానే పనిచేయాల్సి ఉంటుందన్నారు. స్త్రీశక్తి పథకం కింద నడుపుతున్న సర్వీసుల్లో లోటుపాట్లను సరిచేసుకోవాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులకు అధికారులు తప్పనిసరిగా స్పందించాలని ఆదేశించారు. బస్టాండ్‌లో ఎమ్మార్పీ ధరలకే వస్తువులను విక్రయించాలని స్పష్టం చేశారు. లేకుంటే చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలోనే కొత్త బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. అనంతరం ఉత్తమంగా సేవలందిస్తున్న మెకానిక్‌ను సత్కరించారు. డీపీటీఓ జగదీష్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ విశ్వనాథం, డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజినీర్ బాలాజీ, తిరుపతి డీఎం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు ఎస్ఆర్ఎస్ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్



పుత్తూరు ఎస్ఆర్ఎస్ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్



అడుగు పడితే.. ఆరోగ్యం.. ఆయుష్షు

- రోజూ వ్యాయామంతో ఆరోగ్యం పదిలం
- నియంత్రణలో దీర్ఘకాలిక రోగాలు
- వెలుస్తున్న వాకర్స్ అసోసియేషన్లు

నడక.. పరుగు.. ఏదైనా సరే..! మనిషి ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉండేందుకు ఉపయోగపడే చక్కటి మార్గం వ్యాయామం. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన వ్యాయామం నేడు చిన్న, చిన్న పట్టణాలకు కూడా పాకింది. ఒకప్పుడు పురుషులు మాత్రమే చేసే కసరత్తులు నేడు మహిళలు కూడా చేస్తున్నారు. ఎవరైనా క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నారంటే అది వారికి ఆరోగ్యం.. ఆయుష్షు పెంచుతుందని అర్థం. ఈ వాస్తవాన్ని గుర్తించే యువతీ, యువకులు నేడు అటు వైపు అడుగులు వేస్తున్నారు.

పుత్తూరు: నేటి పోటీ ప్రపంచంలో ప్రజలు యాంత్రిక జీవనానికి అలవాటు పడ్డారు. శారీరక శ్రమ చేయడమే మరిచిపోయారు. ఇందుకు తగ్గట్టు ఆహార అలవాట్లలోనూ మార్పులు చోటు చేసుకొన్నాయి. దీంతో చిన్న వయస్సులోనే బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. వీటిన్నింటినీ అధిగమించి, ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవడానికి నడక ఒక్కటే మార్గమని డాక్టర్లు సూచిస్తున్నారు.

నడక నాలుగు విధాల మేలు

నడక నాలుగు విధాల మేలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం వచ్చే సూర్య కిరణాలు శరీరానికి విటమిన్–డి అందేలా చూస్తాయి. డి విటమిన్ బరువు తగ్గేందుకు సహకరించడంతోపాటు గుండెకూ మేలు చేస్తోంది. ఉదయాన్నే నిద్రలేవడంతో జీవక్రియ సక్రమంగా ఉంటుంది. నీళ్లు ఎక్కువ తాగడంతో శరీరంలో కొవ్వు కేలరీలు అధిక శాతం కరుగుతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. షుగర్ వ్యాధి ఉన్న వారికి నడక ఎంతగానో ఉపయోగపడుతుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది.

జాగింగ్ ఇలా చేయాలి

చిన్నపాటి పరుగుతో ఆరోగ్యంతోపాటు శరీరాకృతిలోనూ మార్పులు వస్తాయి. తొడలు, పిరుదులు, పొట్ట చుట్టూ ఉండే కొవ్వు పదార్థాలు కరిగిపోతాయి. వలయాకారంలో ఉండే ట్రాక్‌లో 40 నిమిషాల్లో 4 కిలో మీటర్లు పరిగెత్తాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా పరిగెత్తేటప్పుడు మొదట వార్మప్ కోసం నాలుగు రౌండ్లు (రౌండ్ 400 మీటర్లు) మామూలుగా నడవాలి. ఒక రౌండు వేగవంతమైన నడక, తర్వాత రెండు రౌండ్లు నడక లాంటి పరుగు చేయాలి. తర్వాత ఒక రౌండు వేగం పెంచి నడిచి, చివరగా రెండు రౌండ్లు సాధారణమైన నడకతో వ్యాయామం ముగించాలి. ఇలా మొత్తం 10 రౌండ్లను పూర్తి చేయడానికి 40 నిమిషాలు సరిపోతాయి.



పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ భవనం

పిల్లలను భాగస్వామ్యం చేయండి

జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా పిల్లలు సైతం ఊబకాయంతో బాధపడుతున్నారు. ఫాస్ట్‌వుడ్స్, కేక్‌లు, పిజ్జాలు, బర్గర్లు, చాట్స్ వంటి జంక్‌ఫుడ్స్‌ను తీసుకోవడం ద్వారా చిన్నారులు, యువత చిన్న వయస్సులోనే వ్యాధుల బారిన పడుతున్నారు. ఇలాంటి వారిని ప్రతిరోజూ నడిపించడం, ఆడించడం ద్వారా బీపీ, షుగర్‌లను అదుపులో ఉంచడంతోపాటు మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చు. శారీరక శ్రమతో చిన్నారుల్లో ఎదుగుదల, ఆలోచనా శక్తి పెరుగుతుంది.

ఆదర్శంగా అసోసియేషన్లు

ఆరోగ్యంపై పెరిగిన శ్రద్ధ దృష్ట్యా నడుస్తూ, నలుగురిని కలుస్తూ, మరికొందరిని నడిపించడానికి పలు వాకింగ్ అసోసియేషన్లు వెలుస్తున్నాయి. 23 ఏళ్ల క్రితమే పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ ఏర్పడింది. ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నెలనెలా సమావేశాలు నిర్వహిస్తూ, పలు రంగాల్లోని విశిష్ట వ్యక్తులను పిలిపించి వారి ద్వారా అవగాహన కలిపిస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. 200 మందికి పైగా సభ్యులు కలిగిన పుత్తూరు అసోసియేషన్ సొంత భవనాన్ని సైతం ఏర్పాటు చేసుకోగలిగింది. సంఘం సభ్యుడైన పట్టణానికి చెందిన డీఎస్.సుబ్రమణ్యం(చిన్నా) స్థలాన్ని విరాళంగా అందజేయగా, కైలాసపురానికి చెందిన వసంత తరుణ్‌కుమార్ భవన నిర్మాణానికి భూరి విరాళాన్ని అందజేశారు.

గుండె జబ్బులు రావు



క్రమం తప్పకుండా నడవడంతో శరీర బరువుతో పాటు కొలెస్ట్రాల్, బీపీ, షుగర్ నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా గుండె జబ్బులు, గుండెపోటుకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఉదయం అరగంట నుంచి గంట పాటు వాకింగ్ చేయడం ఎంతో ఉత్తమమైన వ్యాయయం.

-డాక్టర్. కె.శ్రీనివాసులురెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు, పుత్తూరు వాకర్స్ అసోసియేషన్

కూటమిపై తిరుగుబాటు తప్పదు



జీడీ నెల్లూరులో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గంగాధర నెల్లూరు: రాజంపేట పార్లమెంటు సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి ఆధ్వర్యంలో జీడీనెల్లూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. గంగాధరనెల్లూరు మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గురవా రెడ్డి, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ సంబరాలు



కొబ్బరికాయలు కొడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కార్వేటినగరం: రాజంపేటం ఎంపీ మిథున్‌రెడ్డి బెయిల్‌పై విడుదల అయిన సందర్భంగా ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ ఆధ్వర్యంలో కార్వేటినగరం గ్రామదేవత శ్రీబంగారమ్మ ఆలయం యువత ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సాయికుమార్, కట్లరవిరెడ్డి, సర్పంచ్ పవన్‌కుమార్, గౌతమ్, శ్రీను, మునిబాబు, హరి పలువురు యువత పాల్గొన్నారు.

అక్రమ కేసులతో భయపెట్టలేరు

వెదురుకుప్పం: కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వైఎస్సార్‌సీపీ పునాదులను కదిలించలేరని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి అన్నారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని అక్రమంగా జైల్లో పెట్టి బెయిల్‌పై విడుదల కావడంతో మంగళవారం వెదురుకుప్పంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు.



వెదురుకుప్పంలో..

అక్రమ కేసులకు భయపడేది లేదు

- మాజీ డిప్యూటీ సీఎం

శ్రీరంగరాజపురం : కూటమి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు ఎవరూ భయపడాల్సిన పని లేదని.. వైఎస్సార్‌సీపీ అధినేత జగనన్న తెచ్చిన డిజిటల్ బుక్ అండగా ఉంటుందని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మణి ఆధ్వర్యంలో 49 కొత్తపల్లిమిట్టలోని ఓ కల్యాణమండపంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి డిజిటల్‌బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, ఎంపీపీ సరిత, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరత్నం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్‌రాజ్, నాయకులు శేషాద్రి, రాజశేఖర్ రెడ్డి, మార్కొండయ్య, మణి, లోకనాథంరెడ్డి, యోగానందం, గోపి, సుబ్బనాయుడు, బాబు, లోకయ్య, ఏసయ్య, చిన్నబ్బ, దొరస్వామి, భరత్, గోవిందరెడ్డి, అల్లిముత్తు, అమావాసయ్య పాల్గొన్నారు.

జీడీనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులపై కూటమి నేతలు చేస్తున్న దౌర్జన్యాలు, అక్రమ కేసులపై ఏర్పాటు చేసిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను మంగళవారం నారాయణస్వామి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, నేతలు ముని రాజారెడ్డి, గుణశేఖర్ రెడ్డి, ఏకాంబరం,జెడ్పీటీసీ అన్బు, శ్రీరంగరాజపురం మండల అధ్యక్షుడు మణి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెంకటరత్నం, కిషోర్ రెడ్డి, ఢిల్లీ కుమార్, మోహన్ పాల్గొన్నారు .



జీడీ నెల్లూరులో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పంలో.

వెదురుకుప్పం: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. మంగళవారం వెదురుకుప్పంలో డిజిటల్ బుక్, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టే సుబ్రమణ్యం, కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి రామయ్య, బూత్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, వైద్య విభాగం గంగాధరనెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు ప్రకాష్, ఉపాధ్యక్షుడు గోవిందన్, కార్యదర్శి బొజ్జా రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, మైనారిటీ అధ్యక్షుడు రాజేంద్రన్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, యువత మండల మాజీ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ రోశిరెడ్డి పాల్గొన్నారు.

మానసాదేవీ మనసారా దీవించు!



మాజీ మంత్రి రోజాను సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

పుత్తూరు: మానసాదేవీ మనసారా అందరినీ చల్లగా దీవించమ్మా అంటూ ప్రార్థించినట్లు మాజీ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని నాగలమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించారు. మాజీ మంత్రి రోజా మానసాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రోజా మాట్లాడుతూ ఏటా జరిగే నవరాత్రి ఉత్సవాలు మహిళలకు ఎంతో ప్రత్యేకమన్నారు. అమ్మవారిని వివిధ రూపాల్లో కొలవడం ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్, ఏకాంబరం, మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కుట్టి, చక్రి, భానుమతి, ప్రసాద్, సుబ్రమణ్యం, ప్రభు, శివకుమార్, గోపి పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఆర్కే రోజా

మమ్మేలు తల్లి.. రాజరాజేశ్వరి

నగరి : పట్టణంలోని దేశమ్మ దేవత రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని కరకంఠేశ్వరాలయంలో కామాక్షి దేవికి గంగాదేవి అలంకరణ చేశారు. మండలంలో టీటీడీ ఆధీనంలోని బుగ్గఅగ్రహారం కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలోని అన్నపూర్ణాదేవికి అన్నపూర్ణాదేవి అలంకారం చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని ఆలయ ప్రాకారంలో ఊరేగించారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గుణశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక ఓంశక్తి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక అలంకరణ చేశారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం ఉభయదారుగా వ్యవహరించి అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించారు. మాంగాడు గ్రామంలోని ఆలమేలు మంగమ్మకు అభిషేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకారం చేశారు.

దుర్గాదేవిగా అల్లియల్లమ్మ తల్లి

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని అల్లియల్లమ్మ తల్లి దుర్గాదేవిగా భక్తులను కటాక్షించారు. ఆలయంలో అమ్మవారి మూల, ఉత్సవ విగ్రహాలను అర్చకులు విశేష అభిషేకాలు పూజలు చేశారు. సాయంత్రం ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గంగాధర నెల్లూరు గ్రామానికి చెందిన కలవకుంట సుబ్రహ్మణ్యం కస్తూరి దంపతులు వ్యవహరించారు. కలవకుంట మురళీబాబు విజయబాబు కుటుంబ సభ్యులు దాదాపు 600 మందికి అన్నదానం చేశారు.



మున్సిపల్ చైర్మన్‌కు ఆలయమర్యాదలు చేస్తున్న నిర్వాహకులు

దుర్గాదేవీ అలంకారంలో బంగారమ్మ

కార్వేటినగరం: శర్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బంగారమ్మ దుర్గాదేవి అలకంరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మురహరినాయుడు కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు రంగనాథమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్‌పిళ్లై పాల్గొన్నారు. ఆలత్తూరు గ్రామ దేవత ముత్యాలమ్మకు ప్రత్యేక అలంకరణ చేశారు. అటవీశాఖ కార్యాలయం సమీపంలోని బాటగంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రాజరాజేశ్వరి అలంకరణలో దేశమ్మ



గంగాదేవి అలంకారంలో కామాక్షి దేవి

సరస్వతీదేవిగా కామాక్షి

పుత్తూరు: పట్టణంలోని కామాక్షీదేవిని సరస్వతీదేవిగా, ఆరేటమ్మను రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం పట్టణ పురవీధుల్లో అమ్మవార్ల ఊరేగింపు నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో అలమేలుమంగమ్మ



దుర్గాదేవిగా భక్తులను కటాక్షిస్తున్న అల్లియల్లమ్మ తల్లి




దుర్గాదేవీ అవతారంలో భక్తులను కటాక్షించిన బంగారమ్మ



ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ అమ్మవారు



పుత్తూరు: రాజరాజేశ్వరీదేవిగా ఆరేటమ్మ



పుత్తూరు: సరస్వతీదేవిగా కామాక్షీదేవి